# మేషరాశి ఫలితములు



**అశ్వని: 1,2,3,4 పాదములు**
**భరణి: 1,2,3,4 పాదములు, కృత్తిక: 1పా**

| | | | |
|---|---|---|---|
| ఆదాయం | 5 | వ్యయం | 5 |
| రాజపూజ్యం | 3 | అవమానం | 1 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 6ట లోహమూర్తి. తదుపరి 7ట రజిత మూర్తి. శని వత్సరమంతయు 9ట రజితమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 5ట, కేతువు 11ట సువర్ణమూర్తులు తదుపరి రాహువు 4ట, కేతువు 10ట తామ్రమూర్తులు.

వీరికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు కన్యారాశి యందు తదుపరి వత్సరాంతము వరకు తులారాశి యందు సంచరించును. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు ధనుస్సు నందు, జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వృశ్చికము నందు తదుపరి వత్సరాంతం వరకు ధనూరాశి యందు సంచరించును. రాహువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు సింహరాశిలోనూ తదుపరి వత్సారాంతము వరకు కర్కాటకరాశిలో కేతువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు కుంభరాశిలోనూ తదుపరి వత్సరమంతయు మకరరాశిలోను సంచరించును.

ఈ రాశివారికి గురుని షష్ఠ రాశి సంచారము భార్యా పుత్రులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో విరోధము, అధికారులతో ద్వేషము అగ్ని, శత్రు, చోర భయము మొదలగు వ్యతిరేక ఫలముల నిచ్చును. గురుని సప్తమ రాశి సంచారం ఆరోగ్యదాయకము. సర్వకార్య విజయము, శని భాగ్యరాశి సంచారం అసౌఖ్యం - అష్టమరాశి సంచారం స్థానచలన సూచనలు అనారోగ్యం, వృధా ప్రయాణం. ఇంటా బయట విరోధం. తిరిగి అక్టోబరు నుండి ధనూరాశి సంచారం అసౌఖ్యం. రాహువు సింహరాశి సంచారం ధనవ్యయం. పుత్రమూలక క్లేశములు, రాహువు కర్కాటక రాశి సంచారం అనారోగ్యము, ధన, మానహాని, కేతువు కుంభరాశి సంచారం ధన లాభము - తదుపరి మకరరాశి సంచారం కలహము. పరిశీలించగా గురుడు ఒక్కడే యోగించును, సెప్టెంబరు 12 నుండి గురుడు సప్తమరాశి సంచారం వలన చాలా బాగుండును. విజయవంతమైన కాలము. శని, రాహు, కేతువుల వలన అరిష్టములు.

ఈ రాశివారికి సెప్టెంబరు 12 వరకు ఏపని యందైనను నష్టము, తదుపరి చాలా లాభము, వ్యవసాయదారులకు రెండవ పంట యోగించును. విద్యార్థులు ఉత్తీర్ణులగుదురు. వ్యాపారస్తులకు లాభములు. వైద్య, సినీ, నాటక, చేతి వృత్తులు, న్యాయవాదులు, పాడిపరిశ్రమ, ఫైనాన్స్ మొదలగు అన్ని రంగములవారికి లాభము. వివాహము కాని స్త్రీ, పురుషులకు వివాహముగును.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 9. 1, 2, 3, 6 తేదీలు ఆది, బుధ, గురు వారములు కలసిన మంచి జరుగును. శని, రాహు కేతువుల వలన కలుగు అరిష్టములు తొలగుటకు ఈశ్వరాభిషేకం, శనివారం శివదర్శనం, చేయవలయును. రాహు, కేతు దోషములు తొలగుటకు దుర్గాస్తోత్ర, సుబ్రహ్మణ్య స్తోత్ర పారాయణలు చేయవలయును.

telugucalendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.